25న సెల్ టవర్ ప్రారంభం : పిఒ

ప్రజాశక్తి -దుంబ్రిగుడ: ఈనెల 25న ఎయిర్టెల్ సెల్ టవర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి అభిషేక్ పేర్కొన్నారు. సోమవారం ఆయన లైగండ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 300 సెల్ టవర్లను ప్రారంభిస్తారన్నారు. సెల్ టవర్ నిర్మాణంతో మారుమూల గ్రామాల ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువవుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ వేణుగోపాల్., ఏఈ అభిషేక్, ఎంపీడీవో ఉషారాణి పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న పిఒ

అక్రమ అరెస్టులపై ఆందోళనలు

-సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యాన భారీ ర్యాలీ, రాస్తారోకోలు -24న బంద్‌కు పిలుపు

పెదబయులులో ర్యాలీ చేస్తున్న సురేంద్ర, అంగన్‌వాడీలు

ప్రజాశక్తి- విలేకర్ల బృందం

చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్తున్న అంగన్వాడీలను నిర్బంధించి, అరెస్టులు చేయడంపై జిల్లాల్లో నిరసనలు మిన్నంటాయి. పలు మండలాల్లో ర్యాలీలు, రాస్తోరోకోలు సోమవారం చేపట్టారు. ప్రభుత్వం ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడంపై నినాదాలు చేశారు.

అరకులోయ: చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్తున్న అంగన్వాడీలను నిర్బంధించడం, అరెస్టులు చేయడం అమానుషమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు విమర్శించారు. అంగన్వాడీల అరెస్టులకు నిరసనగా అరకులోయలో సోమవారం సిఐటియు, సిపిఎం, ఆదివాసి గిరిజన సంఘం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ, రాస్తారోకో మానవహారం నిర్వహించారు. సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై నినాదాలు చేశారు. తహసిల్దార్ కార్యాలయం నుంచి అరకులోయ టౌన్షిప్ మీదుగా ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్లో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, విజయవాడ వెళ్ళిన అంగన్వాడీలను రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో మహిళలని చూడకుండా అరెస్టు చేసి నిర్బంధించిందన్నారు. ఈ కార్యక్రమంలోఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు డి.నాగమ్మ, నిర్మల, లలిత, సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు పాడి కొండలరావు, దాడి రాజు, సింహాద్రి, రాంబాబు, సిపిఎం మండల నాయకులు నాని బాబు, హరి, రామన్న పాల్గొన్నారు.

పాడేరు:. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఐటిడిఏ ఎదుట అంగన్వాడీలు నిర్వహిస్తున్న నిరవధిక దీక్ష సోమవారం యధావిధిగా కొనసాగించారు. జిల్లాలోని పలు మండలాల నుంచి అంగన్వాడీ వర్కర్లు జగనన్నకు చెబుదాం కార్యక్రమంకు పలువురు విజయవాడ తరలి వెళ్లారు. డివిజన్లో మిగిలిన వారంతా అధిక సంఖ్యలో పాడేరు చేరుకొని దీక్షలో పాల్గొన్నారు. అంగన్వాడీల సమ్మెపై ప్రభుత్వ నిరంకుశ వైఖరి నిర్బంధాలను సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిన్నయ్య పడాల్, ఉమామహేశ్వరరావు, కార్యవర్గ సభ్యుడు ఎల్.సుందర్రావు తీవ్రంగా ఖండించారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ, 24న రాష్ట్ర బంద్ జయప్రదం చేయాలని, రాష్ట్రంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు, ప్రజాస్వామిక వాదులు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొవాలని కోరారు.

దుంబ్రిగుడ:ప్రభుత్వ బెదిరింపులకు తలొగ్గేది లేదని అంగన్వాడి కార్మికులు హెచ్చరించారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ మండల కేంద్రంలో అంగన్వాడీ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎస్‌బి పోతురాజు, సిఐటియు మండల నాయకుడు రాము సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కే.కొండమ్మ, కే.సత్యవతి పాల్గొన్నారు.

విఆర్‌పురంలో మానవహారం

పెదబయలు:అక్రమ అరెస్టులను ఖండిస్తూ మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, మండల కార్యదర్శి బొండా సన్నిబాబు మాట్లాడుతూ, 42 రోజులుగా సమ్మె నిర్వహిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపు ధోరణులకు దిగుతూ, భయభ్రాంతులకు గురి చేయడం తగదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈనెల 24న రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి బోండా సన్నిబాబు, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగని ధర్మానపడాల్, సిపిఎం మండల కమిటీ సభ్యులు కె.సర్భన్న, బొండా గంగాధరం, జె. సునీల్ కుమార్, పి.బుజ్జిబాబు, కొర్ర నరసయ్య పాల్గొన్నారు

అనంతగిరి:మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యన ర్యాలీ నిర్వహించారు. వారపు సంత మీదుగా ర్యాలీ చేసి మూడు రోడ్ల కూడలి అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సర్పంచ్ సోమ్మెల రూతు, టోకురు సర్పంచ్, సిఐటియు మండల కార్యదర్శి కె.మొస్య, సిపిఎం మండల కార్యదర్శి ఎస్ నాగులు, గిరిజన సంఘం మండల అధ్యక్షులు జె .సుబ్బారావు, మహిళా సంఘం నాయకురాలు కాసులమ్మలు మద్దతు పలుకారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి మండల యూనియన్ నాయకురాలు పి, మంజుల, కళావతి, లక్ష్మి, సుమిత్ర, అరుణకుమారి పాల్గొన్నారు.

దుంబ్రిగుడలో...

హుకుంపేట: మండలంలోని అంగన్వాడిలు చేస్తున్న సమ్మె సోమవారం 42వ రోజుకు చేరుకుంది. సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి లక్ష్మణ్, గిరిజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు టి.కృష్ణారావు, కే రామారావు డిమాండ్ చేశారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నుండి ర్యాలీ చేపట్టారు. అనంతరం మూడు రోడ్లు కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం, గిరిజన సంఘం నేతలు మాట్లాడుతూ,కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎస్.హైమావతి పాల్గొన్నారు.

ముంచింగి పుట్టు:మండల కేంద్రంలో నిరవధిక సమ్మె కొనసాగింది. సమ్మె శిబిరం నుండి అంగన్వాడీలు భారీ ర్యాలీ నిర్వహించి నాలుగు రోడ్ల కూడలిలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటి సభ్యులు, లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాధ్, సీఐటీయూ మండల కార్యదర్శి కె శంకర్‌రావు, ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షుడు ఎంఎం శ్రీను మాట్లాడుతూ, సమస్యలు పరిష్కారం చేయాలని ప్రశ్నించారు. ఆదివాసి గిరిజన సంఘం నాయకులు పి.రామదాసు, యూనియన్ నాయకులు బి.సత్యవతి, ఎస్.పార్వతి, కాంతమ్మ, భవాని, మౌలమ్మ, చిలకమ్మ పాల్గొన్నారు.

జి.మాడుగుల:స్థానిక రామాలయంలో రాముని విగ్రహానికి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు ఇచ్చి నిరసన తెలిపారు. రాముని విగ్రహానికి తమ గోడును విన్నవించుకున్నారు. తమను ఉద్యోగాల నుండి తొలగిస్తామని హెచ్చరికలు జారీ చేస్తున్నారని, కనీసం మీరైనా మా మొర ఆలకించి ప్రభుత్వాల మనసు మార్చి న్యాయమైన డిమాండ్లను పరిష్కరాలుంచాలని వేడుకున్నట్లు అంగన్వాడిల్లు తెలిపారు

విఆర్.పురం :అంగన్వాడీల అక్రమ అరెస్టులను నిరసిస్తూ మండలంలోని రేకపల్లి జంక్షన్ వద్ద సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యాన సోమవారం రాస్తారోక నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విజయవాడలో ధర్నాకు వెళ్తున్న అంగన్వాడీలను ఎక్కడికక్కడ అరెస్టులు చేసి ఉద్యమాన్ని అణచివేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్.పురం ఎంపిపి కారం లక్ష్మి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పూనం సత్యనారాయణ, జిల్లా సభ్యులు సున్నం రంగమ్మ, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, నాయకులు వల్ల కృష్ణారెడ్డి. ముసురు సత్యనారాయణ, రంగనాయకులు, వడ్లది రమేష్, ప్రజానాట్యమండలి నాయకులు సిహెచ్ సుబ్బారావు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

కూనవరం : అంగన్వాడీల అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘ నాయకులు పాయం సీతారామయ్య మాట్లాడుతూ 43 రోజులుగా అంగన్వాడీల సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు తాలూరి శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మేకల నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు నానుపల్లి వెంకటేశ్వరరావు, బాబు బ్రయ్య, ముత్తమ్మ, నిర్మల, లలిత, అన్నపూర్ణ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఎటపాకలో ర్యాలీ చేపడుతున్న నాయకులు

అరకులో ర్యాలీ చేపడుతున్న ఉమామహేశ్వరరావు, అంగన్‌వాడీలు

ఎటపాక : రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చర్యలను ఖండిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఎటపాక మండల కేంద్రంలో సోమవారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఐవి మాట్లాడుతూ 42 రోజులుగా అంగన్వాడీ కార్మికులు సమ్మె నోటీసు ఇచ్చి సమ్మె చేస్తుంటే, విధుల్లో చేరాలని రకరకాలుగా వేధించడం దారుణమన్నారు. సమ్మెను విచ్ఛిన్నం చేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆకిశెట్టి రాము, జి హుస్సేన్, బండారు స్టాలిన్, పి.సరవయ్య, సీసం అర్జున్, బాలకృష్ణ పాల్గొన్నారు.

సీలేరు : అంగన్వాడి వర్కర్లు ప్రభుత్వ అక్రమ అరెస్టులకు భయపడేది లేదని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం జీకే వీధి మండల కేంద్రంలో అక్రమ అరెస్టులకు నిరసనగా ర్యాలీ నిర్వహించి, సెంటర్‌లో మానవహారం చేపట్టారు. వీరిక మద్దతు తెలిపిన గాలికొండ ఎంపిటిసి, సిపిఎం మండల కార్యదర్శి అపరంగి బుజ్జిబాబు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు డిమాండ్లు తక్షణమే నెరవేర్చాలని లేకుంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎల్.సత్యవతి, దయ వెంకటి, యశోద, మీనాక్షి, చిరంజీవి, భవాని, గిరిజన సంఘ మండల కార్యదర్శి ఎం చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

మండల అధ్యక్షులు గృహ నిర్బంధం

దుంబ్రిగుడ:సమస్యలు పరిష్కరించాలని కోటి సంతకాలు చేసి జగనన్నకు చెబుదాం చలో విజయవాడకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న స్థానిక మండల అంగన్వాడి కార్మికుల సంఘం అధ్యక్షురాలు కే.కొండమ్మను గృహ నిర్బంధం చేశారు. అరకులోయలో ఆమె నివాస గృహంలో పోలీసులు ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు గృహ నిర్బంధం చేసినట్లు ఆమె తెలిపారు.

అంగన్వాడీల అరెస్టు అమానుషం: సిపిఎం

పాడేరు:-నిరవధిక నిరాహార దీక్షలో ఉన్న అంగన్వాడి నాయకులతో పాటు వేలాది అంగన్వాడీ ఉద్యోగులను అర్ధరాత్రి అమనుషంగా అరెస్టు చేయడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనరస తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మహిళలని కూడా చూడకుండా అమానుషంగా వ్యవహరించారని విమర్శించారు. విజయవాడలో మగ పోలీసులు మహిళల పట్ల దురుసుగా వ్యవహరించడం చట్ట విరుద్ధమన్నారు. మీడియా పట్ల కూడా దురుసుగా వ్యవహరించడం దారుణమని విమర్శించారు. సమస్యను సామరస్య పూర్వకంగా చర్చించి పరిష్కరించకుండా ఉద్యమాన్ని అణచివేయడం తగదన్నారు.

అంగన్వాడీల అక్రమ అరెస్టుకు సిఐటియు ఖండన

చింతూరు : అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేయమని అడిగితే అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిఐటియు మండల కార్యదర్శి పొడియం లక్ష్మణ్ సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని కోటి సంతకాలను ప్రభుత్వానికి ఇవ్వడానికి విజయవాడ బయలుదేరిన అంగన్వాడీలను ఎక్కడకక్కడ పోలీసుల ద్వారా అక్రమ అరెస్టులు చేయడం దారుణమన్నారు.

వృద్ధులకు రంగులు పంపిణీ చేస్తున్న మామిడి కుటుంబీకులు

వృద్ధులకు రగ్గుల పంపిణీ

ప్రజాశక్తి-విఆర్.పురం

మండల కేంద్రం రేఖపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు మామిడి వెంకటరమణ జ్ఞాపకార్థం ఆయన సోదరులు, వైసిపి సీనియర్ నాయకులు మామిడి రాజు, మామిడి వెంకటేశ్వరరావు, వారి కుమారులు, మామిడి పున్నేశ్వరరావు, మామిడి బాలాజీ, మామిడి గంగాధర్ అధ్వర్యంలో సోమవారం వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మామిడి రాజు మాట్లాడుతూ తన సోదరుడు వెంకటరమణ తక్కువ కాలంలోనే మండల వ్యాప్తంగా ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారన్నారు. ఏ ఒక్క కార్యకర్తకు ఆపదొచ్చినా క్షణాల్లో వారి సమస్యల పరిష్కారానికి రాత్రనక పగలనక శ్రమించారని కొనియాడారు. మామిడి వెంకటరమణ ఆశయ సిద్ది కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

గుమ్మరేవులు బస్‌ను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి -సీలేరు

ఆర్టీసీ అధికారులు రద్దు చేసిన నర్సీపట్నం - గుమ్మరేవులు బస్ సర్వీస్‌ని తక్షణమే పునరుద్ధరించాలని గుమ్మిరేవులు మాజీ సర్పంచ్ బాబురావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జీకే వీధి మండలం దారకొండ నుంచి గుమ్మరేవులు వరకు సుమారు 18 గిరిజన గ్రామాల ప్రజలకు ఈ బస్సు ఎంత దోహదపడేదని తెలిపారు. ఐదేళ్లుగా తిరుగుతున్న ఈ బస్సును సర్వీస్ లేదని చెప్పి అధికారులు అర్థాంతరంగా నిలిపివేయడంపై గిరిజనులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బస్సు సౌకర్యం వలన సుమారు 18 శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు విధులకు హాజరై, సెలవు దినాల్లో వారి సొంత గ్రామాలకు వెళ్లడానికి ఎంతో దోహదపడేదని పేర్కొన్నారు. అలాగే జీకే వీధి మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం మారుమూల గ్రామాల నుంచి వచ్చే గిరిజనులకు కూడా ఈ బస్ ఎంతో ఉపయోగకరంగా ఉండేదని చెప్పారు. మారుమూల గ్రామాల్లో రహదారులు, మౌలిక సదుపాయాలు కల్పిస్తే అభివృద్ధి చెందుతాయని ప్రభుత్వం పదేపదే చెబుతూనే, మరోపక్క ఉన్న సౌకర్యాల్ని నష్టాలు షాక్‌తో తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జిల్లా ఎస్పీ, చింతపల్లి అడిషనల్ ఎస్పి శివ ప్రతాప్ కిషోర్, జీకే వీధి సిఐ అశోక్ కుమార్ చొరవతో బస్సు సౌకర్యాన్ని తమ గ్రామానికి ఏర్పాటు చేశారని, అటువంటిది బస్సును అర్థాంతరంగా నిలిపివేయడం వలన ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. నర్సీపట్నం గుమ్మరేవులు బస్సు సర్వీసుని తక్షణమే పునరుద్ధరించాలని బాబూరావు డిమాండ్ చేశారు.

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుంటే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతాం

సిపిఎం మండల కార్యదర్శి సీతారామయ్య

ప్రజాశక్తి- కూనవరం

అంగన్వాడీల న్యాయమైన సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని, లేకుంటే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని సిపిఎం మండల కార్యదర్శి పాయం సీతారామయ్య హెచ్చరించారు. సీపీఎం మండల కమిటీ సమావేశం పొడియం రామారావు అధ్యక్షతన స్థానిక సీపీఎం కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు అంగన్వాడీలకు తెలంగాణ కంటే ఎక్కువ జీతం ఇస్తానని హామీ ఇచ్చి, గెలిచాక జీతం పెంచకపోవడం దారుణమన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలని, గ్రాడ్యూటీ, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, మినీ సెంటర్‌లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల పట్ల ప్రభుత్వ వైఖరిని ప్రజాతంత్ర వాదులు వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు మేకల నాగేశ్వరరావు, నానుపల్లి వెంకటేశ్వారావు, తాళ్లూరి శ్రీనివాసరావు, కర్నాటి శ్రీనివాసరావు, బొగ్గా సుబ్బయ్య, బాబు బొర్రయ్య, పాయం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి పాయం సీతారామయ్య

స్పందన అర్జీల సత్వర పరిష్కారం

ప్రజాశక్తి-రంపచోడవరం : రంపచోడవరం ఐటిడిఎ కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమానికి ప్రజలు ఇచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించారు. వివిధ సమస్యలపై 13 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి డియస్‌వి.రమణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డిఎస్ శాస్త్రి, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అబుసలాం, ఏడియంహెచ్ఓ జి.ప్రకాశం, డిఎల్‌పిఓ రాఘవన్, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎండి.యూసఫ్, సుబ్బయ్య, ఏ సావిత్రి, పిహెచ్ఓ చిట్టిబాబు, పిఏఓ రాంబాబు, డాక్టర్ ఇందిర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సాయి సతీష్, చైతన్య, మల్లికార్జున రావు, శ్రీనివాసరావు, రామచంద్ర మూర్తి, లీగల్ సెల్ డిప్యూటీ తాసిల్దార్లు స్వామి, వి.రవీంద్రబాబు, న్యాయవాది యస్ వి.వి సత్యనారాయణ, వెలుగు డిపిఎం అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్

డ్వాక్రా మహిళలతో సమావేశం

ప్రజాశక్తి-రంపచోడవరం

మండలంలోని తామరపల్లి కమ్యూనిటీ హాల్‌లో డ్వాక్రా మహిళతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మిర్తివాడ ఆనంద్ రెడ్డి, ముసురుమిల్లి ఎంపిటిసీ వంశి మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ఆసరా 4వ విడత నిధులు జమచేస్తారని చెప్పారు. ముసలిమిల్లి పంచాయతీలో 12,93,000 రూపాయలు 19 గ్రూపులకు ఇచ్చారని తెలిపారు. సున్నా వడ్డీలు, చిన్న చిన్న వ్యాపారలు కోసం మహిళ ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తురసం వీరమ్మ, డ్వాక్రా సిసి సుశీల, వివోఏలు, మహిళ పోలీస్, ఇంజనీరింగ్ అసిటెంట్, వాలంటీర్లు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న చింతూరు ఐటిడిఎ పిఒ చైతన్య

రహదారి భద్రతా మాసోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి- చింతూరు

రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 20 నుండి ఫిబ్రవరి 19వ తేదీ వరకు జరుగుతున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలకు సంబంధించిన కరపత్రాలు, బ్యానర్‌ను చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్య సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సంద్భంగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ పి.ఆనందరావు మాట్లాడుతూ చింతూరు మండలం పరిధిలోని వాహనదారులకు రహదారి భద్రతపై పూర్తి అవగాహన కల్పించే విధంగా పలు రకాల అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను రవాణా శాఖ, పోలీసు, ఐటిడిఏ పిఓ సహకారంతో పూర్తి చేస్తామన్నారు. విధంగా చింతూరు మండల పరిధిలోని లారీ యూనియన్ అసోసియేషన్, ఇతర వాహన యూనియన్లతో సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ యస్ శ్వేత సాయి పాల్గొన్నారు.

'బాబు షూరిటీ'పై ప్రచారం

ప్రజాశక్తి-రంపచోడవరం

మండలంలోని పెద్ద గెద్దాడ పంచాయతీ పరిధి చెరువు పాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు ఆధ్వర్యంలో బాబు షూరిటీ -భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంపై ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి హక్కు పత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు ముర్ల అన్నారం, సీనియర్ నాయకులు అప్పారావు, బూత్ ఇన్చార్జ్ అర్చకుల అబ్బాయి రెడ్డి, కాకర అబ్బులు, సింగోజి సంకురమ్మ, కాకర రాజబాబు, కోసం లక్ష్మయ్య, కాకర చిన్న బాబు, డబ్బా కోట బాలయ్య, కాకర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

ఓటర్ల తుది జాబితాను పరిశీలిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

ఎన్నికల నిర్వహణకు సహకరించండి

- కలెక్టర్ సుమిత్‌కుమార్

ప్రజాశక్తి-పాడేరు: రానున్న ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. సోమవారం కలక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమవేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ల సవరణ అనంతరం తుది ఓటర్ల జాబితా ఎన్నికల కమిషన్ సూచన మేరకు విడుదల చేయడం జరిగిందన్నారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ తరువాత వివిధ మరణించిన, మైగ్రేట్ అయిన తదితర కారణాలతో 19,394 మంది ఓటర్లను తొలగించటం జరిగిందని తెలిపారు. కొత్త ఓటర్లు, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారి దరఖాస్తులు పరిశీలించి 40,076 మందిని చేర్చడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ తరువాత ఓటర్ల సంఖ్య 7,40,573 నుండి 7,61,255 కు పెరిగిందని చెప్పారు.అదనంగా 13 పోలింగ్ కేంద్రాలు పెంచడం జరిగిందన్నారు. తుది ఓటర్ల జాబితా ప్రకారం పురుష ఓటర్లు 3,66,386 కాగా మహిళా ఓటర్లు 3,94,832 మంది తో పాటు 37 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారని కలెక్టర్ వివరించారు. 1021 పోలింగ్ కేంద్రాలకు గాను 286 పోలింగ్ కేంద్రాలకు మొబైల్ సిగ్నల్ లేనట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తుది ఓటర్ల జాబితా ప్రచురణల ప్రతులను కలెక్టర్ అందజేశారు. ఈ సమావేశంలో వై ఎస్ ఆర్ సిపి తరుపున మంగ్లన్న దొర, తెలుగు దేశం నేత డి.వెంకటరమణ, బిజెపి నేత రాఘవేంద్రరావు, ఐఎన్ సి తరుపున కె బాలకృష్ణ, బిఎస్‌పి నేత ఎస్. చిన్నయ్యదొర, ఆమ్ ఆద్మీ తరుపున వంశీవృష్ణ, సిపిఎం తరుపున వి.హెచ్ దాస్ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణపై సంతృప్తి

ఓటర్ల జాబితా సవరణ పట్ల ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ జే.శ్యామలరావు (ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి) సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని పాడేరు నియోజక వర్గం పాడేరు మండలం వంట్లమామిడి, వంతాడపల్లి, శ్రీకృష్ణాపురం పోలింగ్ కేంద్రాలను సోమవారం తనిఖీ చేసారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఓటర్ల జాబితా సవరణలో నిభందనలు పాటించినదీ, లేనిదీ పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. అనంతరం పిఎంఆర్‌సిలో ఓటర్ల సవరణపై సమీక్ష నిర్వహించారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జేసి కార్తిక్, ఐటిడిఎ పిఒ వి. అభిషేక్, తహసిల్దార్ త్రినాదరావు నాయుడు ఉన్నారు.

తుది ఓటర్ జాబితా విడుదల

డుంబ్రిగుడ: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు మండలంలో నూతన ఓటర్ జాబితాను విడుదల చేసినట్లు స్థానిక తహసిల్దార్ సిహెచ్ నాగమ్మ చెప్పారు. తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో నూతన ఓటర్ జాబితాను బిఎల్‌ఓ లకు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా 36,221 మంది ఓటర్లు నమోదై ఉండగా, ఈ ఏడాదిలో నిర్వహించిన చేర్పు మార్పుల్లో భాగంగా స్పెషల్ క్యాంపెయిన్‌తో 37,981 మందికి చేరారన్నారు. వీరిలో పురుషులు 18468 మంది, మహిళలు 19512 మంది , హిజ్రా ఒకరు ఉన్నారనీ చెప్పారు. మండల వ్యాప్తంగా 18 పంచాయితీల్లో 48 పోలింగ్ కేంద్రాలు ఉండగా కేంద్రాల్లో అన్ని రకాల మౌలిక సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కె.కామరాజు, ఆర్ఐ జి.హరి, బిఎల్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ భూహక్కు చట్టానికి వ్యతిరేకంగా ఈ నెల 19 నుండి విశాఖపట్నం న్యాయవాదుల సంఘం విధులను బహిష్కరిస్తూ చేపట్టిన సమ్మె సోమవారం నాటికి 35వ రోజుకు చేరుకుంది.

సాగు భూములపై హక్కు గిరిజనులదే...

సిపిఎం జెడ్‌పిటిసి సభ్యులు గంగరాజు

మాట్లాడుతున్న సిపిఎం జెడ్‌పిటిసి సభ్యులు గంగరాజు

ప్రజాశక్తి -అనంతగిరి:పూర్వకాలం నుండి సాగులో ఉన్న గిరిజన రైతులకే భూముల హక్కులు వర్తిస్తాయని, భూములు లాక్కున్నందుకు ప్రయత్నిస్తున్న గిరిజనేతరులకు హక్కు లేదని స్థానిక జెడ్పిటిసి గంగరాజు స్పష్టం చేశారు. గిరిజన, గిరిజనేతరుల మధ్య ఉన్న భూ వివాదాలపై సోమవారం జీనబాడు సచివాలయంలో తహశీల్దార్ రాంబాయి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి దీసరి గంగరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ, జీనబాడు పంచాయతీ పెద్దగంగవరం 5వ షెడ్యూల్ ఏరియాలో 1/70 చట్టం పరిధిలో గిరిజనేతరులు చొచ్చుకొని వచ్చి షెడ్యూల్ ఏరియాలో భూములు ఆక్రమించారన్నారు. స్థానిక గిరిజనులు గిరిజన సంఘం, గిరిజన సేవా సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాడుతూనే హైకోర్టును ఆశ్రయించారన్నారు అనంతరం జిల్లా కోర్టు, జిల్లా కలెక్టర్ కోర్టుకు బదలాయింపు జరిగిందన్నారు. ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, జిల్లా కలెక్టర్ తీర్పు ప్రకారం 378.09 ఎకరాల భూమి ఆక్రమణలో ఉన్న గిరిజనేతరులను తొలగించి భూమి లేని నిరుపేద గిరిజనులకు పంచి పెట్టాలనే తీర్పును అమలు చేసి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. తహసిల్దార్ రాంబాయి మాట్లాడుతూ, గ్రామ సభలో తెలియపరిచిన ఇరువురు వాదనాల నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గానికి కృషి చేస్తానని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే లకె.రాజారావు, ఎంపిటిసి ఆర్.వెంకటలక్ష్మి, సలుగు గంగునాయుడు, మాజీ సర్పంచ్ ఆర్.రాంబాబు సిపిఎం నాయకులు కాకర సింగులు, నరాజీ సురేష్ బాబు, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ధర్మారాయ్, ప్రసాద్ రావు, రామారావు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీకి సిద్ధం

టిడిపి నేత కిల్లు వెంకట రమేష్ నాయుడు

మాట్లాడుతున్న రమేష్ నాయుడు

ప్రజాశక్తి-పాడేరుటౌన్: టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తిస్థాయి రాజకీయాల్లో వచ్చానని, పాడేరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థిగా తనకు అవకాశం కల్పిస్తే పోటీకి సిద్ధమని లేదా టికెట్ ఎవరికిచ్చినా కష్టపడి పనిచేసి గెలిపిస్తానని ఆ పార్టీ సీనియర్ నాయకులు కిల్లు వెంకట రమేష్ నాయుడు అన్నారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులోని తన నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ప్రజాదరణతో పాటు అన్ని సామాజిక వర్గాల నుంచి మద్దతు తనకు ఉందని తెలిపారు. టిడిపి పార్టీ ఆవిర్భావం నుంచి సామాన్య కార్యకర్తగా ఉంటూ ఆయా ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేశానన్నారు. ఆ తర్వాత గత టిడిపి ప్రభుత్వ హయాంలో జిఒ-3 వల్లే ఉపాధ్యాయుడిగా ప్రభుత్వ ఉద్యోగం పొందానని తెలిపారు. దీంతో పార్టీకి సేవ చేయాలని, తన తల్లి పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశానన్నారు. ఉద్యోగుల పట్ల వైసిపి ప్రభుత్వ వైఖరి, రాష్ట్రంలో నిరంకుశ పాలనతో పాటు చంద్రబాబు అక్రమ అరెస్టు ఎంతో బాధించిదని అందుకే ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేశానన్నారు. వైసిపి ప్రభుత్వం గిరిజనుల ఉద్యోగాలకు, భూములకు, హక్కులు, చట్టాలకు భద్రత లేకుండా చేస్తోందన్నారు. టిడిపి ప్రభుత్వం షెడ్యూల్డ్ ప్రాంతంలో పోస్టులన్నీ ఇక్కడ గిరిజనులకే చెందాలని జిఒ-3 తెచ్చిందని, కోర్టు ఆ జిఒను రద్దు చేస్తే వైసిపి ప్రభుత్వం జిఒ-3 ప్రయోజనాల కోసం ఏం చేసిందని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో ప్రత్యేక డిఎస్‌సి నోటిఫికేషన్ ఎందుకు ఇవ్వలేకపోయిందో గిరిజన ఎమ్మెల్యేలు సమాధానం చెప్పాలన్నారు. వైసిపి ప్రభుత్వం గిరిజనులు అబివృద్ధి చెందకుండా ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులు, ట్రైకార్ రుణాలను దారి మళ్లించిదని ఆరోపించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం వంటి తదితర సంక్షేమ పథకాలను రద్దు చేసిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు నరసింహమూర్తి, బొంజుపడాల్, ఉల్లి రామారావు, మాజీ సర్పంచ్ లు సీదరి తౌడయ్య, ముడువ వెంకటేశ్వర్లు, మజ్జి భీమేష్, బాకూరు చిన్నబాబు, కిల్లో బొంజుబాబు, ఉల్లి సతీష్ కుమార్, సింహాద్రి, సన్యాసి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జిల్లాలోని ఆర్‌టిసి కార్మికుల దీర్ఘ కాలిక సమస్యల పరిష్కారం కోరుతూ ఎపిఎస్‌ఆర్‌టిసి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (ఎన్ఎంయుఎ) జిల్లా కమిటీ అధ్వర్యాన జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్షలు సోమవారం నాటికి 5వ రోజుకు చేరాయి. దీక్షలను యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పిపిఎం.రాజు ప్రారంభించి మాట్లాడారు. ప్రధానంగా కౌన్సిలింగ్ పేరిట చార్టులు వేయాలని, సీనియారిటీకి న్యాయం చేయాలని కోరారు. డ్రైవర్స్ ఎక్కువ శాతం 5, 6 తరగతులు చదువుకున్న వారే ఉన్నారని, వారికి డిజిటల్ చార్టులపై అవగాహన లేదని, సీనియారిటీ ప్రకారం పిలిచి చార్టు వెయ్యడానికి నిరాకరించడం అన్యాయమన్నారు. వారు కోరుకున్న చార్ట్ వేయడం ద్వారా ఆ రూట్లో ప్రయాణికులతో ఉన్న సత్సంబంధాల మేరకు ఎర్నింగ్స్ పెరగడమే కాకుండా నచ్చిన కండక్టర్లు డ్రైవర్లు ఒకే మాటపై ఒకే రూట్ పెట్టుకోవడం వల్ల మంచి ఫలితాలు వస్తా యన్నారు. దీక్షల్లో డివిజనల్ సెక్రటరీ ఎకె శివాజీ, ఆర్.వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో ఎంప్లాయిమెంట్ సేవలు

- కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి-పాడేరు: ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సేవలను ఆన్లైన్‌లో అందుబాటులోకి వచ్చాయని కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టర్ చాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇందుకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎంప్లాయిమెంట్ కార్యాలయం చుట్టూ తిరగవలసిన అవసరం లేదని, ఆన్లైన్‌లోనే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. గడువు తీరే ముందు నవీకరణ, మధ్యలో అదనపు అర్హతలు యాడ్ చేయడం కూడా ఆన్లైన్‌లో చేసుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేసారు. ముందుగా employment.ap.gov.in అనే వెబ్ సైట్‌లో లాగిన్ అయితే వివరాలు, తాత్కాలిక రిజిస్ట్రేషన్ నంబర్, అభ్యర్థికి ఎస్.ఎం.ఎస్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని, సంబందిత అధికారి ఆమోదించిన తరువాత అభ్యర్థికి ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ నంబరు వస్తుందన్నారు.ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ కార్డు డౌన్ లోడ్ చేసుకునే సదుపాయం కూడా ఉందన్నారు. ముందుగా ఐటిడిఎలో ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ ఆన్లైన్ ప్రక్రియ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి శిక్షణాదికారి ఎ.సంగీత పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

150 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి అనంతగిరి:స్థానిక సిపిఎం సర్పంచ్ సోమ్మెల రూతు ఆధ్వర్యంలో స్థానిక సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో 150 మందికి వైద్య పరీక్షలు చేశారు. విజయనగరం జిల్లా తిరుమల మెడికవర్ హాస్పిటల్ జనరల్ వైద్య నిపుణులు రోగులకు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్.నాగులు పాల్గొన్నారు

28న ఫిట్జీ 'ద్రోణాచార్య 360-డిగ్రీ స్కాలర్‌షిప్ పరీక్ష'

ప్రజాశక్తి ,ఎంవిపి కాలనీ : ఫిట్జీ కోచింగ్ ఆధ్వర్యాన 'ద్రోణాచార్య 360-డిగ్రీ డయాగ్నోస్టిక్ స్కాలర్‌షిప్ పరీక్ష"ను ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ద్వారకా సెంటర్ హెడ్ వినోద్ అగర్వాల్ తెలిపారు. నగరంలోని హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ పరీక్ష కోసం రిజిస్ట్రేషన్ ఈ నెల 26వ తేదీతో ముగుస్తుందని తెలిపారు. ఐదు, ఆరు, ఏడు తరగతుల విద్యార్థులకు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.750, ఎనిమిది నుంచి ప్లస్ వన్ విద్యార్థులకు రూ.1500 అని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం తమ ఇనిస్టిట్యూట్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

24 సినర్జీస్‌లో జాబ్ డ్రైవ్

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన ఇండస్ట్రియల్ కస్టమైజ్డ్ స్కిల్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా దువ్వాడలోని సినర్జీస్ క్యాస్టింగ్స్ లిమిటెడ్ కంపెనీలో ఈ నెల 24వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సాయికృష్ణ చైతన్య తెలిపారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, డిప్లమో మెకానికల్, ఎలక్ట్రికల్, మెట్రాలజీ, ఐటిఐ ఫిట్టర్, టర్నర్, మెకానిస్ట్, ఎలక్ట్రికల్, డీజిల్ మెకానిక్, బీటెక్, ఎంటెక్‌లో మెకానికల్, ఎలక్ట్రికల్, మెట్రాలజీ పూర్తి చేసి ఆసక్తి కలిగిన యువతీ యువకులు బుధవారం ఉదయం 9 గంటలకు కంపెనీకి రెజ్యూమ్, సర్టిఫికెట్లతో హాజరుకావాలని పేర్కొన్నారు. ఎంపికైనవారికి రూ.12 వేలు నుంచి రూ.20 వేలు వేతనం నిర్ణయిస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు 9292553352 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

గాజువాకలో శంకర్ ఫౌండేషన్ కంటి పరీక్షల కేంద్రం

ప్రారంభిస్తున్న బ్రాండిక్స్ భాగస్వామి దొరైస్వామి.

ప్రజాశక్తి -గాజువాక : గాజువాకలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్యపరీక్షల కేంద్రాన్ని బ్రాండిక్స్ ఇండియా భాగస్వామి దొరైస్వామి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదల కంటిసంరక్షణ అవసరాలను తీర్చడంలో శంకర్ ఫౌండేషన్‌తో బ్రాండిక్స్ సుదీర్ఘ అనుబంధాన్ని కలిగి ఉందని గుర్తు చేశారు. కంటి సంరక్షణలో జాతీయ ప్రమాణాలతో సేవలు అందించడం ద్వారా శంకర్ ఫౌండేషన్ సమాజానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీలు ఆత్మకూరి కృష్ణకుమార్, ఆత్మకూరి విజయకుమార్, కె రాధాకృష్ణన్, జిఎం (అడ్మిన్, ఆపరేషన్స్) డాక్టర్ నస్రిన్, డాక్టర్ శిరీష, డాక్టర్ మమత, డాక్టర్ సుబ్బారావు, శంకర్ ఫౌండేషన్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు..

ప్రభుత్వ భూముల కబ్జా పట్టదా?

- వైసిపి అక్రమాలకు అధికారులు కొమ్ము కాయడం దుర్మార్గం

ప్రజాశక్తి -గాజువాక : అధికార దర్పంతో వైసిపి నేతలు యథేచ్ఛగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నా రెవెన్యూ, జివిఎంసి అధికారులకు పట్టకపోవడం శోచనీయమని టిడిపి గాజువాక నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రసాదుల శ్రీనివాస్ మండిపడ్డారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, జివిఎంసి 65వ వార్డు సర్వేనెంబర్లు 86, 273, 274లోని సుమారు రూ.80కోట్ల విలువైన ప్రభుత్వ భూములను స్థానిక తహశీల్దార్, జివిఎంసి ఆరోజోన్ టౌన్ ప్లానింగ్ అధికారుల సహకారంతో స్థానిక వైసిపి కార్పొరేటర్, నాయకులు కబ్జా చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై గడచిన నాలుగున్నరేళ్లకు పైగా టిడిపి ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నా అధికారులకు పట్టడం లేదన్నారు. ప్రభుత్వ భూముల కబ్జాపై తహశీల్దార్, జెడ్‌సి, టౌన్‌ప్లానింగ్ అధికారుల తీరులో ఇసుమంతైనా మార్పు లేదన్నారు. ఇప్పటికైనా స్పందించకుంటే, టిడిపి విశాఖ జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నేతృత్వంలో గాజువాక తహశీల్దార్, జోనల్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో 65వ వార్డు టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి అంగ కృష్ణ, టిడిపి బిసి విభాగం గాజువాక పధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, తెలుగు యువత అధ్యక్షుడు కె. అప్పలరాజుశుక్లా కామేశ్వరరావు, శివంగి నాగేశ్వరరావు పాల్గొన్నారు..

'వైసిపి రాక్షస పాలనకు త్వరలో విముక్తి'

ప్రజాశక్తి -పద్మనాభం : రాష్ట్రంలో సిఎం జగన్ నేతృత్వంలోని వైసిపి రాక్షస పాలనకు త్వరలో విముక్తి లభిస్తుందని .భీమిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పద్మనాభం జంక్షన్‌లో పార్టీ మండల అధ్యక్షులు కోరాడ రమణ అధ్యక్షతన నిర్వహించిన జయహో బిసి సమావేశంలో మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బిసిల సాధికారిత టిడిపి పాలనలో సాధ్యమైందన్నారు. బిసిలకు 33శాతం రిజర్వేషన్లను టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు, అన్న ఎన్‌టిఆర్ కల్పించారన్నారు. వైసిపి పాలనలో బిసిలకు తీరని ద్రోహం జరిగిందని, కులం పేరుతో కార్పొరేషన్లు విడగొట్టి, చైర్మన్లు, పాలకమండళ్లను నియమించారే తప్ప, ఆయా కులాల అభ్యున్నతికి పైసా నిధులు విడుదల చేయలేదన్నారు. బిసిలకు కేంద్రం ఇచ్చిన నిధులను కూడా దుర్వినియోగం చేసిన ముఖ్యమంత్రి జగన్‌కు, వైసిపి ప్రభుత్వానికి బిసిలంతా ఘోరీ కట్టడం ఖాయమన్నారు.పాస్టర్ల ప్రసాద్, గంట నూక రాజు, కె.లీలావతి, బి పావని, దామోదరరావు, కె.వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు

స్టీల్ యాజమాన్యం వైఖరి మార్చుకోవాలి

సిజిఎమ్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్మిక నేతలు

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులపై యాజమాన్య వైఖరి మార్చుకోవాలని స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ డిమాండ్ చేశారు. సోమవారం స్టీల్ సిఐటియు, మిత్రపక్షాల ఆధ్వర్యంలో సిజిఎం (వర్క్స్) సోప్తి కార్యాలయంలో సమావేశంలో అయోధ్యరామ్ మాట్లాడుతూ యాజమాన్యం రోజుకొక ఇంటర్నల్ సర్కులర్ జారీచేసి కార్మికులను భయాందోళనలకు గురిచేయడం సరికాదన్నారు. విశాఖ స్టీల్‌లో 5వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని పార్లమెంటు సాక్షిగా ఇప్పటికే స్టీల్ మంత్రిత్వశాఖ ప్రకటిస్తే, ఇపుడు 30ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్నవారిని మెడికల్ అన్‌ఫిట్ పేరుతో తొలగిస్తామనడం దుర్మార్గమన్నారు. భర్తీ చేయని ఖాళీలతో ఇప్పటికే కార్మికులపై అదనపు పనిభారం పడుతుంటే, ఇపుడు ఉన్నవారికి కనీసం కార్మిక సంఘాలతో చర్చించకుండా ఏకపక్ష నిర్ణయంతో తొలగించాలనుకోవడం యాజమాన్య నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. క్రమశిక్షణ పేరుతో యాజమాన్యం తీసుకుంటున్న కార్మిక వ్యతిరేక నిర్ణయాలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిజిఎం (వర్క్స్) సోప్తికి వినతిపత్రాన్ని అందించారు. దీనిపై స్టీల్ ప్లాంట్ సిజిఎం (వర్క్స్) సోప్తి స్పందిస్తూ, కార్మికులు తన దృష్టికి తెచ్చిన సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళతానన్నారు. ప్లాంట్‌లో ఉత్పత్తికి అంతరాయం కలగకుండా సహకరించాలని కోరారు.
సమావేశంలో యాజమాన్య ప్రతినిధిగా స్టీల్‌ప్లాంట్ పర్సనల్ చక్రవర్తి, స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి, మిత్రపక్షాల నాయకులు డివి రమణారెడ్డి, కర్ర ప్రకాష్, సిహెచ్ సన్యాసిరావు, స్టీల్ సిఐటియు నాయకులు పి శ్రీనివాసరాజు, కష్ణమూర్తి, బంగారు నాయుడు, శ్రీనివాస్,వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్

స్టడీ మెటీరియల్ అందజేస్తున్న సిఎస్ఆర్ మేనేజర్ సురేష్‌కుమార్

ప్రజాశక్తి -తగరపువలస : వివిధ కారణాల వల్ల మధ్యలో బడి మానేసిన టెన్త్, ఇంటర్ విద్యార్థులకు ఓపెన్ స్కూల్ ద్వారా చదువు కొనసాగించేలా అవగాహన కల్పించారు. సోమవారం భీమిలి మండలం, చిప్పాడ, దివీస్ ఆధ్వర్యాన చిప్పాడలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ మేనేజర్ డి సురేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుత విద్యాసంవత్సరంలో టెన్త్‌కు సంబంధించి 15 మంది, ఇంటర్‌కు చెందిన18 మంది విద్యార్థులకు దివీస్ సంస్థ రూ 90వేలు పరీక్ష ఫీజు చెల్లించినట్లు వివరించారు. త్వరలో జరగనున్న పరీక్షలకు ప్రణాళిక ప్రకారం చదువు కొని ఉత్తీర్ణత సాధించాలని కోరారు. వీరికి స్టడీ మెటీరియల్‌ను అందజేశారు కార్యక్రమంలో సిఎస్ఆర్ ప్రతినిధులు ఎ శ్రీనివాస్, కె నరసింహ పాల్గొన్నారు

నివాసమున్న చోటే పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలి

సిఐటియు, ఐద్వా ఆధ్వర్యాన డిటికి వినతిపత్రం ఇస్తున్న కార్మికనగర్ వాసులు

ప్రజాశక్తి- పెందుర్తి : నివాసమున్నచోటే కార్మికనగర్ వాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిఐటియు నేత జగన్, ఐద్వా నేత లక్ష్మి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఇల్లు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా నేత లక్ష్మి మాట్లాడుతూ కొన్నేళ్లక్రితం పోరాటం చేసి కార్మికనగర్ వద్ద పాకలు వేసి నివాసముంటున్న వారికి, అక్కడ కాకుండా వేరొకచోట ఇళ్లు నిర్మించి ఇస్తామని సిఎం జగన్ చెప్పడంతో వారంతా అసంతృప్తిగా ఉన్నారన్నారు. తాము నివాసముంటున్న ఇళ్లకే పట్టాలు ఇచ్చి, ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వపరంగా సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా నేత రజిని, భూ పోరాట నాయకులు పాల్గొన్నారు

ఆందోళన చేస్తున్న కార్మికనగర్ వాసులు

యాత సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ ఇవ్వాలి

ప్రజాశక్తి -గాజువాక : విద్య, ఆర్థిక, రాజకీయపరంగా వెనుకబడి ఉన్న యాత కులస్తులు సామాజికంగా పురోభివృద్ధి సాధించాలంటే రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలని యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండిబోయిన లక్ష్మి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆండిబోయిన లక్ష్మి, అప్పారావు దంపతులను యాత కులపెద్దలు సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యాత సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ సీటు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహిస్తున్న కులగణనలో యాత కులస్తులు తమ కులాన్ని నమోదు చేయుటలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అప్పట్లో అవగాహన లేమితో శెట్టిబలిజగా నమోదు చేయించుకోవడంతో ఇబ్బందులకు పడుతున్నారన్నారు. ఉత్తరాంధ్రలో యాత కులస్తులుగా గుర్తించి నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో యాత సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చోడి ఆదినారాయణ, అధ్యక్ష కార్యదర్శులు అంగటి రాము, గొర్ల సూరిబాబు, అండిబోయిన అప్పారావు బాడితబోయిన రాములప్పుడు, వనము శ్రీనివాసరావు, అంగటి మూర్తి, రీసు రమణ, వనము నాగేశ్వరరావు, పూడి రమణ, నడిగట్ల గురుమూర్తి, చప్పిడి నాగరాజు, సుక్క ఈశ్వరరావు పాల్గొన్నారు.

సాంకేతిక నైపుణ్యం అవసరం

వర్క్‌షాప్‌లో అవగాహన కల్పిస్తున్న సంతోష్

ప్రజాశక్తి -తగరపువలస : సాంకేతికరంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మెళకువలు నేర్చుకోవాలని ఇంజనీరింగ్ విద్యార్థులకు సాంకేతిక నిపుణులు సిహెచ్ సంతోష్ సూచించారు. సోమవారం స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించారు. వచ్చేనెల 2వ తేదీ వరకు కొనసాగనున్న వర్క్ షాప్‌లో సంతోష్ మాట్లాడుతూ, నేడున్న ప్రత్యేక పరిస్టితుల్లో సాంకేతిక నైపుణ్యాభివృద్ధితో పాటు ఎంచుకున్న సబ్జెక్ట్‌పై పట్టు పెంచుకోవాలని తద్వారా ఉన్నత ఉద్యోగాలను పొందవచ్చునివిద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి మురళీకృష్ణ మాట్లాడుతూ డిజైన్ ప్రక్రియలో ఇంజనీర్లు
ఇతర నిపుణులకు సాంకేతిక సమాచారాన్ని తెలియజేయడానికి ఎలక్ట్రానిక్స్ పరికరాల్లో ఉపయోగించే పిసిబి డిజైన్ చేయడానికి వర్క్‌షాప్ దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్ విభాగ అధికారి వి శివ భాస్కరరావు, అధ్యాపకులు, 130 మంది విద్యార్థులు పాల్గొన్నారు

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి-సీతమ్మధార : 50వ వార్డు మాధవధార జివిఎంసి హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు స్థానిక కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్‌తో కలిసి ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్ రాష్ట్ర చైర్మన్ ట్యాబ్ కెకె.రాజు సోమవారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటినుండి విద్యను ప్రోత్సాహినిస్తూ అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో వివక్షకు తావులేకుండా అర్హతే ప్రాతిపదికన అందరికీ అందజేస్తున్నారన్నారు.

సిఎం జగన్ ఇచ్చే పథకాలను అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపల్ హేమలత, పి.సునీత, కృష్ణారావు, ఎం.లక్ష్మీ, శ్రీనివాసరాజు, రాజం రాజు, ఎవిఎన్.రాజు, ఎంవి. రెడ్డి, రామ్మోహన్, సి.హెచ్ శ్రీను, రాంబాబు, రామారావు, రమేష్, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.